# నన్ను గెలిపించండి..
# అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

**కరోనా సమయంలో మీ వెంటే ఉన్న**

**డివిజన్‌ను పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే దొంతి**

**ప్రతి తండాకూ బీటీ రోడ్డు వేయించా**

**నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**పెద్ది ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన గిరి'జనం'**



ఇంటింటా ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పెద్దికి పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

చెన్నారావుపేట, నవంబర్ 9: మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తాను నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఆ అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను గెలిపిస్తే డివిజన్‌లో ప్రగతిని పరుగులు పెట్టిస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కేసీఆరే గ్యారెంటీ సీఎం అని, ఎలాంటి గ్యారెంటీలు లేని కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని ఆయన ప్రజలను కోరారు. మండలంలోని జల్లి, ఎల్లాయగూడెం, 16 చింతలతండా, చెరువుకొమ్ముతండా, బోడమాణిక్యం తండా, శంకరంతండా, బాపునగర్‌తండా, అవుసుల్ తండా, కందిగడ్డతండా, లింగగిరి గ్రామాల్లో ఆదివారం ఆయన పార్టీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దికి ప్రజలు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ప్రజా ఆశీస్సులతో ప్రచారం ఉప్పెనలా సాగింది. ప్రతి గ్రామం, తండాలో డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీలు నిర్వహించారు. దీంతో గ్రామాలన్నీ గులాబీమయమయ్యాయి. అనంతరం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ఐదేళ్ల కాలంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేశానని చెప్పారు.

### సొంత గ్రామానికి ఏమీ చేయని దొంతి

కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత తన సొంత గ్రామానికి కూడా ఏమీ చేయలేదని ఎమ్మెల్యే పెద్ది ఎద్దేవా చేశారు. దొంతి లాంటి నాయకులు రాజకీయ పర్యాటకులే తప్ప నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. కరోనా సమయంలో మాధవరెడ్డి ఇంట్లో నుంచి ఒక్క అడుగు కూడా బయట పెట్టలేదని విమర్శించారు. తాను నర్సంపేటలో ఐసొలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి, ప్రజల బాగు కోసం అహర్నిశలు కృషి చేశానని గుర్తుచేసుకున్నారు. అలాగే, తాను మారుమూల తండాలకు సైతం లింక్, బీటీరోడ్లు వేయించానని, మౌలిక వసతులు కల్పించానని వివరించారు. డీబీఎం-40 కాల్వ ద్వారా రెండు పంటలకు నీరందించానన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఎకరాకు రూ. 10 వేల నష్టపరిహారం ఇప్పించినట్లు గుర్తుచేశారు. 50 శాతం సబ్సిడీతో నియోజకవర్గంలోని రైతులకు రూ. 75 కోట్ల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, పరికరాలు మంజూరు చేయించినట్లు వివరించారు. మరోసారి మీ ఆశీస్సులు అందిస్తే చాలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ప్రచార ర్యాలీలో ఎన్నికల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ పత్తినాయక్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జి వీరారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, యూత్ అధ్యక్షుడు కృష్ణచైతన్యరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సత్యనారాయణరెడ్డి, మురహరి రవి, సర్పంచ్‌లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, కిషన్, రమేశ్, ఎంపీటీసీ ధరావత్ శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, బోడ కల్పన, కడారి సాయిలు, సొసైటీ డైరెక్టర్లు, రైతు కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ కార్యకర్తలతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది



నన్నపునేనికి మద్దతు తెలుపుతున్న గౌడ సంఘం నేతలు

## బీఆర్‌ఎస్‌కే గౌడ సంఘం మద్దతు

కరీమాబాద్, నవంబర్ 19: అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్‌కు తెలంగాణ గౌడ సంఘం తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ గౌడ సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం 41వ డివిజన్ నాగేంద్రనగర్‌లో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షురాలు పోశాల పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేశ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. కృతజ్ఞతగా బీఆర్‌ఎస్ గెలుపు కోసం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ గౌడ సంఘం నాయకులు కృషి చేస్తారన్నారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షురాలు పోశాల పద్మ మాట్లాడుతూ తూర్పులో నరేందర్ గెలుపునకు తామంతా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టపురం ఏకాంతం, జనగాం వెంకటేశ్వర్లు, చల్లమల్ల సత్యతనారాయణ, వడ్లకొండ జగన్నాథం, పోశాల స్వామి, రావుల రాజేశ్వరి, నాళం సంపత్, కోటగిరి రాజేందర్, బత్తిని వెంకటేశ్వర్లు, మడూరి అశోక్, శేవగోని స్రవంతి, గుర్రం ప్రభాకర్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌కు ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ మద్దతు



మద్దతు తెలుపుతున్న సాదిక్

కరీమాబాద్: బీఆర్‌ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్‌కు ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ మద్దతు ప్రకటించింది. ఆదివారం కరీమాబాద్‌లో ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సాదిక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉర్సు హవేలీ పీఠాధిపతి సయ్యద్ యాఎహిమా పాషాఖాద్రీ అలియాస్ షోయబ్‌బాబా, ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఎండీ సాదిక్ ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ తరపున నన్నపునేని గెలుపునకు కృషి చేస్తామన్నారు. సొసైటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులమంతా బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తామన్నారు. ముస్లింల సంక్షేమానికి కృషి చేసిన బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు మసూద్, ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం బాధ్యత నాదే : నన్నపునేని



నరేందర్‌ను సన్మానిస్తున్న శిరీష-శ్రీమాన్ దంపతులు

గిర్మాజీపేట, నవంబర్ 19: తూర్పు నియోజకవర్గ ప్రజల భవిష్యత్, సంక్షేమం, అభివృద్ధి బాధ్యత తనదేనని, మండిబజార్‌లో రోడ్లు వేయడం చేతగాని దద్దమ్మలు కాంగ్రెస్ పాలకులు అని బీఆర్‌ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం రాత్రి ఆయన 25వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు శిరీష ఆధ్వర్యంలో అభిమానులు, డప్పుచప్పుళ్ల మధ్య, కోలాటాల నడుమ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు డిప్యూటీ మేయర్ ఇచ్చిన చరిత్ర తనదని, వచ్చే గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికల్లో మైనార్టీలకు 4 కార్పొరేటర్లు, ఒక కో ఆప్షన్ కేటాయిస్తానని హామీ ఇచ్చారు. 11 సార్లు పరిపాలించిన కాంగ్రెస్ మండిబజార్‌లో రోడ్డు వేయలేదని, మైనార్టీలపై ఇష్టానుసారంగా దుర్భాషలాడిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదని, సోయిలేని నాయకులు ఐక్యత, శాంతియుతంగా ఉన్న మన మధ్య చీలికలు తెస్తున్నారని, వారిని తరిమేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు నాన్‌లోకల్ అని, తాను మీ అందరికీ అండర్ బ్రిడ్జి వద్ద అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. మరోమారు అవకాశమివ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు మసూద్, బస్వరాజు శ్రీమాన్, డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి బండారి రమేశ్, ఎండీ మస్తాన్, జన్ను శ్యామ్, గుమ్మడి శ్యామ్, ఉజ్వల, జ్ఞానేశ్వర్, సుజాత, మంజుల, నెల్సన్, అనిల్, మౌజమ్, కిశోర్, సుమ్మీ, బిల్ల రమేశ్, దీపక్, అశోక్, సుకన్య, బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## 'నేల లేని దేశం' పుస్తకావిష్కరణ

హనుమకొండచౌరస్తా, నవంబర్ 19: 'నేల లేని దేశం' కవిత్వ పుస్తకావిష్కరణ, కవి సమ్మేళనాన్ని ఆదివారం తెలంగాణ రచయితల వేదిక(తెరవే) ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోని రాగన్నదర్వాజ వద్ద ఎస్టీయూ సమావేశ మందిరంలో నిర్వహించారు. తెరవే జిల్లా అధ్యక్షుడు సాదు మహేందర్ సభాధ్యక్షత వహించగా, పుస్తక ఆవిష్కర్త ముఖ్య అతిథిగా కవి, ప్రపంచ శాంతి సంఘం వ్యవస్థాపకుడు మహ్మద్ సిరాజుద్దీన్, గౌరవ అతిథులుగా పల్లేరు వీరస్వామి, శ్రీరంగ స్వామి, జిలుకర శ్రీనివాస్, కోడెం కుమార స్వామి, నల్లెల్ల రాజయ్య పాల్గొని పాలస్తీనా సంఘీభావ సందేశాలిచ్చారు. కార్యక్రమంలో పాలకుమార స్వామి, రాజు దేవర, నిధి బ్రహ్మచారి, పిట్ట సాంబయ్య, చిలువేరు అశోక్, అమృతరాజ్, బండారి సుజాత, సీపీఐ రాజమౌళి, పోరిక ఉదయ్‌సింగ్, డి రంజిత్, బండి దుర్గాప్రసాద్, దేవదాస్, గుల్షన్ వహీద్ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

### ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

గిర్మాజీపేట, నవంబర్ 19: వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని సామాజిక వేత్త, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆదివారం ఆయన రామన్నపేటలోని ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ, రాజమండ్రి కంతార, అయ్యప్పస్వామి కళాబృందంతో కలిసి ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భారతీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, నర్సయ్య, సూర్యనారాయణ, నరేందర్, రవి, శ్రీశైలం, శ్రీను పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అశోక్, డాక్టర్ రాజేంద్రప్రసాద్

# ప్రజాస్వామ్యంలో యువ ఓటర్ల పాత్ర కీలకం

- **హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**
- **జేఎన్‌ఎస్‌లో ఉత్సాహంగా స్వీప్ క్రికెట్ కప్ పోటీలు**




క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 19: ప్రజాస్వామ్యంలో యువ ఓటర్ల పాత్ర కీలకమని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. యువ ఓటర్లను చైతన్యవంతం చేస్తూ స్వీప్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూస్టేడియం(జేఎన్‌ఎస్)లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ యువ ఓటర్లు తమ ఓటుహక్కును విధిగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల రోజు ఓటుహక్కు కలిగిన వారు వినియోగించుకునేలా యువ ఓటర్లను చైతన్యం చేయాలన్నారు. యువ ఓటర్లను చైతన్యం చేస్తూ స్వీప్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా మైదానంలో క్రికెట్ యువ ఓటర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, అధికారులు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్ ఎన్ గోపాలకృష్ణ, పోలీస్ అబ్జర్వర్ తోగాకర్గా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అధికారులు క్రికెట్ ఆడి సందడి చేశారు.

### ఉత్సాహంగా స్వీప్ కప్

జేఎన్‌హెచ్‌లో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. యువ ఓటర్లయిన క్రీడాకారులతోపాటు అధికారులు పాల్గొని క్రికెట్ ఆడి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. స్వీప్ కప్‌లో భాగంగా వరంగల్ వారియర్స్ వర్సెస్ హనుమకొండ హంటర్స్ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో హనుమకొండ హంటర్స్ జట్టు విజయం సాధించింది. పది ఓవర్ల మ్యాచ్‌లో మూడు పరుగులతో వరంగల్ వారియర్స్ జట్టుపై హనుమకొండ హంటర్ జట్టు గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో వరంగల్ జట్టు 83 పరుగులు చేయగా, హనుమకొండ హంటర్స్ జట్టు 86 పరుగులతో విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో హనుమకొండ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాహుల్ పంజాబ్ రావు గవాండే 26 బంతులు ఆడి 45 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు. గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్‌కుమార్, ఇండస్ట్రీ జీఎం హరిప్రసాద్, డీపీవో జగదీశ్, స్పోర్ట్స్ అధికారి అశోక్, డ్వామా పీడీ భద్రూనాయక్, మైనార్టీ శాఖ అధికారి శ్రీనివాస్, డీసీవో నాగేశ్వర్‌రావు, ట్రెజరరీ డీడీ గుజ్జు రాజు, రెండు జిల్లాల సిబ్బంది పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు, సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, సీపీ అంబర్ కిశోర్ ఝా, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా